# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, డిసెంబర్ 19 : ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు, గ్రామీణ ప్రజాప్రతినిధులకు సూచించారు. మంగళవారం కొందుర్గు మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో అధికారులు ప్రముఖ పాత్ర పోషించాలని చెప్పారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

**కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**

షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు పి. వెంకట్రాంరెడ్డి, తాండ్ర విశాల, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన ఖోఖో శిక్షణా శిబిరం



రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్న జిల్లా జట్టు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 19: రంగారెడ్డి జిల్లాతోపాటు వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల ఖోఖో క్రీడాకారుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారిణులకు మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని వ్యాస్ మోడల్ హైస్కూల్‌లో వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా వీరికి క్రీడా దుస్తులు తదితరాలు అందజేశారు. బుధవారం నుంచి ఈ నెల 22 వరకు ఆసిఫాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో వీరు పాల్గొంటారని కోచ్ నీలేశ్ తెలిపారు. కార్యక్రమంలో వ్యాస్ స్కూల్ ప్రతినిధులు సర్వేశ్వర్‌రెడ్డి, విశాఖ, రాఘవరెడ్డి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా హాకీ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, పవన్‌నాయక్ పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 19 : ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం సాంఘిక సంక్షేమ గురుకులలో 2024-2025 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విద్యులత తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ప్రవేశానికి జనవరి 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో రూ. 200 చెల్లించి ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. 4వ తరగతి పూర్తి కానున్న విద్యార్థులు గురుకులలో 5వ తరగతి చేరేందుకు జనవరి 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 18004254567 8 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## నిరుపేదలకు సేవలనందించడమే ట్రస్టు లక్ష్యం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ

కడ్తాల్, డిసెంబర్ 19 : పేదలకు సేవలందించడమే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని జడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఇటీవల మండల పరిధిలో తాహెరాబేగం, అంజమ్మ, ప్రవీణ్ వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ మంగళవారం ప్రజాప్రతినిధులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఐదు వేల చొప్పున రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, పాండు, ఏఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు లాయక్‌అలీ, సేవ్యానాయక్, వార్డు సభ్యులు రామచంద్రయ్య, శ్రీనునాయక్, నాయకులు శ్రీను, హర్యానాయక్, అంజి, జంగయ్య, ఇర్షాద్ పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ను మార్చాలని వినతి

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 19 : జాఫర్‌గూడ గ్రామంలోని 183వ పోలింగ్ బూత్‌ను బాటసింగారానికి మార్చాలని నాయకులు ఎర్రవెల్లి గౌరీశంకర్‌చారి, కొర్ర రాధాకృష్ణ మంగళవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డికి వినతిపత్రం అందజేశారు. బాటసింగారం గ్రామానికి చెందిన 183 పోలింగ్ బూత్‌లో 95 శాతం ఓటర్లు ఉన్నారని వివరించారు. ఓటర్లు ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు 2 కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల లోగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏ గ్రామానికి చెందిన ఓటర్లను అదే గ్రామానికి చెందిన పోలింగ్ బూత్‌లలో ఉండే విధంగా చేర్చాలని కోరారు.

## వానరసేన జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేందర్

కడ్తాల్, డిసెంబర్ 19 : వానరసేన జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి నరేందర్ నియమితులయ్యాడు. మంగళవారం హైదరాబాద్‌లోని వానరసేన రాష్ట్ర కార్యాలయంలో వానర సేన ప్రధాన కార్యదర్శి వగ్గు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా అధ్యక్షుడు సుంకర ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా నరేందర్ నియామక పత్రం అందుకున్నాడు.

# పథకాలపై అవగాహన కలిగి ఉండాలి



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 19 : కేంద్ర పభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామంలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను అర్హులైన లబ్ధిదారుల వద్దకు తీసుకెళ్లడమే కాకుండా, కొత్త లబ్ధిదారుల గుర్తింపులో భాగంగా అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో అత్తెల్లి అనంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, రాజు, దయానంద్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, సంజీవ్ రెడ్డి, మహేందర్, నాగరాజు గౌడ్, రఘువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వయోజనులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



యాచారం: సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

యాచారం, డిసెంబర్19: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఎల్‌వోలతో అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఓటరు జాబితాపై అధికారులు అవగాహన కల్పించారు. ఎన్నికలపై మరింత అవగాహన కల్పించేందుకు వారితో పరీక్ష రాయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ..18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా బీఎల్‌వోలు అవగాహన కల్పించాలన్నారు. జనవరి 5వరకు బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి దరఖాస్తులు తీసుకోవాలన్నారు. జనవరి 6న ముసాయిదా జాబితాను ప్రకటిస్తారన్నారు. జనవరి 22వరకు అభ్యంతరాలు స్వీకరించి, ఫిబ్రవరి 8న తుదిజాబితాను ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఉప తహసీల్దార్ కీర్తి సాగర్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

**మంచాల :** వయోజనులు ఓటు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ కేవీవీ ప్రసాద్ రావు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బూత్ స్థాయి అధికారులకు( బీఎల్‌వో) ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఈవోఆర్డీ తేజ్‌సింగ్, ఆర్‌ఐ రమేశ్, వివిధ గ్రామాల బూత్ స్థాయి బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**నందిగామ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ అయ్యప్ప అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు ఓటరు నమోదు ప్రక్రియపై సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మయ్య, ఆర్‌ఐలు రోజ, శ్రీనివాస్‌గౌడ్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## పిల్లలతో కలిసి తల్లి అదృశ్యం



మంచాల, డిసెంబర్ 19 : పిల్లలతో కలిసి తల్లి అదృశ్యమైంది. ఈ ఘటనపై మంగళవారం కేసు నమోదైంది. ఏఎస్ఐ సతీశ్ వివరాల ప్రకారం.. లింగంపల్లి గ్రామానికి చెందిన మైలారం పరమేశ్వరి (30) తమ కూతురు, కొడుకుతో కలిసి ఉదయం 9 గంటల సమయంలో ఇబ్రహీంపట్నం మహంకాళీ దేవాలయం రోడ్డు మార్గంలో దిగింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. భర్త గోపాల్ నిత్యం వేధించేవాడని బంధువులు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 7396217607, 8712662654లకు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



లింగంపల్లి గార్డెన్‌లో సమావేశమైన పూర్వవిద్యార్థులు

మంచాలల, డిసెంబర్ 19 : లింగంపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంచాల జిల్లా పరిషత్ పాఠశాలలో 1991-92 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విఠల్‌రెడ్డి, రావుల జంగయ్య, అన్నపూర్ణ, మల్లేశ్, పాండు తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073. NT-314374

★ రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830. NT-314474

**LOST**

★ I, M.L. Prasanna Gopal S/o: Madurantakam R/o: Malkajgiri, Medchal While I was Traveling from Shankerpally to Hyd. I Have lost Original Sale Deed No: 933/2017 if found 8499990274. NT-313075

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962